### పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్ సర్వేపై గ్రామ సచివాలయ సిబ్బందితో అడ్డతీగల ఎంపీడీవో కుమార్ సమీక్ష...



**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి11:** అడ్డతీగలమండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పబ్లిక్, ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్( పి4 )సర్వే పై గ్రామ సచివాలయ సిబ్బందితో బుధవారం అడ్డతీగల ఎంపీడీవో కుమార్ సమీక్ష నిర్వహించారు . సబ్ కలెక్టర్ కార్యాలయం నుండి ప్రోగ్రామ్ కో - ఆర్డినేటర్ ఎస్.మాధురి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పేదరికం లో ఉన్న కుటుంబాలను గుర్తించి వారికి అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు, ప్రభుత్వం( పి4) పథకాలను ప్రవేశపెట్టిందని, ఈ పథకం ద్వారా బంగారు కుటుంబాలుగా గుర్తించిన పేద కుటుంబాలను, ధనికులు, ఉద్యోగస్తులు దత్తత తీసుకుని వారి అభివృద్ధికి సహకరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో కుమార్ తెలియజేశారు . గ్రామాలు, పరిసర ప్రాంతాలలో అనేక మంది పేదరికంతో జీవిస్తూ విద్యా,వైద్యం, రోడ్లు వంటి మౌలిక వసతుల లేమితో బాధ పడుతున్నారని, అటువంటి కుటుంబాలను గుర్తించి సేవా దృక్పథంతో సహకరించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని మరియు( పి4) సర్వే అమలు విధానం, పేదల గుర్తింపు సహకార చర్యల పై విస్తృతంగా చర్చించడమైనది. మండలం లో సుమారు 4415 వేల మంది పేదలు ఉన్నారని, వారి అభివృద్ధి కి అందరూ భాగస్వాములు కావాలని కోఆర్డినేటర్ మాధురి కోరారు.

## కూటమి ప్రభుత్వ పాలనలో విసిగిపోయిన ప్రజలు

### 15 వ వార్డ్ లో మాజీ ఎంపీ మార్గాని భరత్ పర్యటన



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 11**చంద్రబాబు నాయుడు మాటల మాంత్రికుడు మోసపూరిత హామీలతో ప్రజలను ఏమార్చి గద్దెనెక్కారని
పదవిలోకి వచ్చిన తర్వాత అన్ని హామీలను మర్చిపోయి ప్రజలను మోసం చేసి నిరంకుశ పాలన కొనసాగిస్తురని మాజీ ఎంపీ మార్గాని భరత్ విమర్శించారు. స్తానిక 15 వ వార్డులో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ బుధవారం పర్యటించారు.

నగర నియోజకవర్గ ఎమ్మెల్యే రెల్లి కులస్తులు చేసే పనులలో కూడా కమిషన్లు తీసుకుంటున్నాడని ఆరోపించారు. ఈ వార్డు వైయస్సార్సీపీకి కంచుకోట రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో ఇక్కడ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు.

ఇప్పటి ప్రభుత్వం కనీస అవసరాలు కూడా పట్టించుకోకుండా కేవలం మామూళ్ల మత్తులో ప్రజా సమస్యలను విస్మరించి పరిపాలన కొనసాగివి స్తురన్నారు.వార్డు కమిటీలను, ఐదు పోలింగ్ బూతులకు 10 మంది చొప్పున తన సొంత ఖర్చులతో జగనన్న భీమా అమలు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నానని భరత్ తెలిపారు.

ఈ వార్డులో శ్రీనివాస్ నేతృత్వంలో ముత్యాల వీర వెంకట అప్పారావు సారధ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు అభినందించారు. సిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ విభాగం అధ్యక్షులైన మద్య అప్పారావు సారధ్యంలో మునిసిపల్ విభాగం అనుబంధ కమిటీని భరత్ ప్రకటించారు. కమిటీలు సభ్యులైన వారు పార్టీ కోసం క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని భరత్ కోరారు. ఈ కార్యక్రమంలో సిటీ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు

## గోదావరి కల్చరల్ అసోసియేషన్ , రాకా సంస్థ సభ్యులు ఘంటసాల కి నివాళులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 11** ధవలేశ్వరంలోని ఘంటసాల విగ్రహానికి పూలమాలవేసి 53వ ఆరాధన కార్యక్రమాన్ని బుధవారం గోదావరి కల్చర్ లో అసోసియేషన్ , రాకా సాంస్కృతి సంస్థ సభ్యులు ఘనంగా ఘంటసాల కి నివాళు లర్పించారు. గోదావరి కల్చరల్ లో అసోసియేషన్ అధ్యక్షులు జీవి రమణ మాట్లాడుతూ ఘంటసాల వారి జీవిత విశేషాలను , సంగీతం పట్ల అనుసరించిన విధానాన్ని సామాజిక సేవలు గుర్తు చేశారు. కార్య దక్షులు యర్రమోతు ధర్మరాజు మాట్లాడుతూ ఎన్నేళ్లయినా వారి స్వరం అజరామరంగా ప్రతి కళాకారుని హృదయంలో సుస్థిరంగా ఉంటుందని, తెలుగువారుగా పుట్టడం గర్వకారణమని తెలియజేశారు. సభ్యులు మదర్ షా అలి మాట్లాడుతూ వారి పాటలు వల్ల కళాకారులకు సమాజంలో ఎంతో గుర్తింపు వచ్చిందని వారు శాస్త్రీయ సంగీతంలోనూ హిందుస్తానీ బాణీలలో ఎంతో హృద్యంగా గానం చేసి పాటకు జీవం పోసారని తెలియజేశారు. భమిడిపాటి శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ పిన్నవయసులోనే సంగీతం పట్ల ఆకర్షితులై విజయనగరం సంగీత కళాశాలలో సంగీతం అభ్యసించి అనత కాలంలోనే చిత్ర పరిశ్రమంలో ప్రవేశించి అనేక అద్భుతమైన శాస్త్రీయ లలిత గీతాలను ఆలపించి స్వర రాజుగా గుర్తింపు పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాకా ఉపాధ్యక్షులు తిరుమల కృష్ణ మోహన్ కోశాధికారి సూరపరెడ్డి తాతారావు, శేష్ కుమార్ , ఎం రమేష్ రామరాజు , నాగభూషణం నూజోళ్ళ సూరిబాబు, తదితర ఘంటసాల అభిమానులు పాల్గొని ఘంటసాల కి ఘన నివాళి అర్పించారు

## మొండికోడు అంగన్ వాడీ కేంద్రాన్ని ఆయాతో నడిపించేస్తున్నారు





### -కేంద్రంలో సదుపాయాల కొరత

**ఏలూరు పిబ్రవరి 11 పెన్ పవర్ :** ఏలూరు అర్బన్ ప్రాజెక్టు చాటపర్రు సెక్టార్-1లోని ఏలూరు రూరల్ మండలం మొండికోడు అంగన్ వాడీ కేంద్రంలో టీచర్ 15 రోజుల క్రితం రిజైన్ చేశారు.సెంటర్ ఈ కేంద్రానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా ఆయాతోనే కేంద్రాన్ని నడిపించేస్తున్నారు.అంగన్ వాడీ కేంంలో 12 మంది పిల్లలు ఉన్నారు.వారి ఆలనా పాలనా అన్నీ ఆయానే చూస్తోంది.నిర్వహణ,సదుపాయాలు లేమి : అంగన్‌వాడీ కేంద్రంలో తాగునీటి సదుపాయం లేదు.చిన్నారులకు చెరువులో నీటిని తెచ్చి తాగిస్తున్నారు.కేంద్రానికి పాలు సరఫరా చేసే గుత్తే దారు సకాలంలో పాలు సరఫరా చేయడంలేదు.చిన్నారులకు 15 రోజులుగా ఆటలు,పాఠాల భోదన లేదు.వంటగది నుండి వాడుక నీరు బయటకే వెళ్లేందుకు గుత్తేదారు ఏర్పాటు చేయలేదు. చిన్నారులకు, బాలింతలు, గర్భిణిలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన పోషణ్ వాటిక నిర్వహణ లేక మొక్కలు ఎండిపోయాయి.వర్షపు నీటిని నిల్వ చేసే తొట్టే నాసిరకంగా నిర్మిచడంతో బీటలు వారింది.కేంద్రం చుట్టూ చెత్త పెట్టేలతో అపరిశుభ్ర వాతావరణ నెలకొని ఉంది.విద్యార్దులకు పాఠాలు బోదించే పరికరాలు,బల్లలు,ఆటపరికరాలు స్టోర్ రూంలో పెట్టి వాటిని ఉపయోగించడం లేదు. ఈ విషయమై అంగన్ వాడీ సూపర్ వైజర్‌ను చరవాణీలో వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆమె అందుబాటులోకి రాలేదు.ప్రాజెక్టు అధికారులు చర్యలు తీసుకుని అంగన్ వాడీ కేంద్రం నిర్వహణను మెరుగుపరచాలని చిన్నారుల తల్లి తండ్రులు కోరుతున్నారు



## సచివాలయాల్లో సేవల పురోగతిపై డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర తనిఖీ

### అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి





**గంగవరం ,పెన్ పవర్, ఫిబ్రవరి 11:**మండలంలోని స్వర్ణ జడేరు, స్వర్ణ మోహానాపురం గ్రామ సచివాలయాలను డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో సిబ్బంది హాజరు నమోదు విధానం, ఐ వి ఆర్ ఎస్ కాల్స్ నిర్వహణపై అవగాహన కల్పించారు.అలాగే యు ఎస్ ఎఫ్, పి4, సిటిజన్ ఈ-కేవైసీ సర్వే కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.ప్రభుత్వ సేవలు ప్రజలకు సమయానికి చేరేలా బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.తదనంతరం మోహనపురం అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన ఆయన, స్టాక్ వివరాలను పరిశీలించారు. చిన్నారులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అంగన్వాడి సిబ్బందిని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతతో పాటు ప్రజా సేవల నాణ్యతను మెరుగుపర్చాలని డిప్యూటీ ఎంపీడీవో గోపన్న దొర పేర్కొన్నారు.

## సామాన్లు భద్రపరచుకునే షెడ్‌గా సంపద కేంద్రం



**ఏలూరు పిబ్రవరి 11 పెన్‌పవర్ :** ఏలూరు రూరల్ మండలం మొండికోడు పంచాయితీలో సంపద కేంద్రం ప్రయివేటు వ్యక్తులు సామాన్లు భధ్రపరచుకునే షెడ్‌గా మారింది.దీంతో పారిశుధ్యం జీరో మేనేజ్‌మెంట్ చేయాలనే లక్ష్యం నెరవేరడం లేదు. సంపద కేంద్రంలో సంపద తయారీకి మండల పరిషత్ అధికారులు శ్రద్ద చూపడంలేదు.గ్రామంలోని రాజుల కాలనీ,బిసికాలనీలో సెకరించిన చెత్తను సంపద కేంద్రానికి చేర్చకుండా గ్రామంలోని రహదారుల వెంట పారబోస్తున్నారు.సంపద కేంద్రంలో వర్మీ కంపోస్టు తయారీకి మండల పరిషత్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో సంపద కేంద్రం స్దానికులు వ్యవసాయ పనిముట్లు నిల్వచేసుకునే షెడ్‌గా మారిందని స్దానికులు చెబుతున్నారు. సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చి సంపద సృష్టించే కేంద్రంగా అభివృద్ది చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలపై సమన్వయ సమావేశం






### శాఖల వారీగా బాధ్యతల కేటాయింపు

**కొవ్వూరు, పెన్ పవర్, ఫిబ్రవరి 11:**మహాశివరాత్రి ఉత్సవాలు ఈ నెల 15వ తేదీన కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లపై సమగ్ర సమన్వయం కోసం రెవెన్యూ డివిజినల్ అధికారి రాణి సుస్మిత బుధవారం ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఈ నెల నుండి ఉత్సవాల ముగింపు వరకు అన్ని శాఖలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. భక్తులు సురక్షితంగా స్నానాలు ఆచరించేందుకు స్నానఘట్టాలలో ఇసుక మేటలు తొలగించి పరిశుభ్రత పాటించాలని, ప్రమాద నివారణార్థం నదిలో మెష్‌లు ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాల్లో ఎరుపు జెండాలు ఏర్పాటు చేసి బోట్లను సిద్ధంగా ఉంచాలని ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు. గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్లు, బోట్ల వెనుక నెట్‌లు ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ, అగ్నిమాపకశాఖ, విపత్తుల నిర్వహణా శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ ప్రాంగణం, స్నానఘట్టాలు, పరిసర ప్రాంతాలలో పరిశుభ్రత, త్రాగునీరు, లైటింగ్, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ శాఖకు ఆర్డీవో ఆదేశించారు. పూజా సామగ్రి, దుకాణాలు భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా
ప్రత్యేక లేఅవుట్ ప్రకారం ఏర్పాటు చేయాలని, నిబంధనలకు అనుగుణంగా షాపుల స్థల కేటాయింపు చేయాలని తెలిపారు. 24 గంటలు శానిటేషన్ సిబ్బంది విధులు నిర్వహించేలా టీంలు ఏర్పాటు చేయాలని సూచించారు.

భక్తుల రక్షణార్థం పోలీస్ శాఖ 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, స్నానఘట్టాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వాహనాలను నిర్దేశిత ప్రదేశాల్లో నిలిపి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ తరఫున ప్రథమ చికిత్సా కేంద్రం, అంబులెన్స్‌లు, యాంటీవెనమ్ మందులు ఏర్పాటు చేయాలని సూచించారు. అగ్నిమాపక శాఖ తగిన పరికరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లు ఏర్పాటు చేసి సిబ్బందిని సిద్ధంగా ఉంచాలన్నారు. విద్యుత్ సరఫరా నిరాటంకంగా ఉండేలా ట్రాన్స్‌కో శాఖ చర్యలు తీసుకోవాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం జల్లు స్నానాల ఏర్పాట్లు, దీపారాధనకు ప్రత్యేక ప్రదేశం, పలహారాల పంపిణీకి ప్రత్యేక స్థలం, బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్, సీనియర్ సిటిజన్స్ రూమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. పంచాయతీ ప్రాంతాలలోని స్నానఘట్టాలు శుభ్రపరచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

భక్తుల రాకపోకలకు ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులు తెలిపారు. స్కూల్, ఎన్‌సీసీ విద్యార్థులను వాలంటీర్లుగా వినియోగించుకోవాలని ఆర్డీవో రాణి సుస్మిత సూచించారు.అనంతరం కొవ్వూరు మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్న కుమారి మాట్లాడుతూ ఉత్సవాల విజయవంతానికి మున్సిపాలిటీ పూర్తి స్థాయిలో సహకారం అందిస్తుందని, పరిశుభ్రత, త్రాగునీరు, లైటింగ్, చెత్త తొలగింపు చర్యలు క్రమం తప్పకుండా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు సౌకర్యం కలిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఫిబ్రవరి 12వ తేదీ గురువారం సాయంత్రం గోష్పాద క్షేత్రంలో క్షేత్ర స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆర్డీవో తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో కొవ్వూరు తహశీల్దారు ఎం.దుర్గా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు, సిఐ పి.విశ్వం, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ జె.సందీప్, డివిజనల్ పంచాయతీ అధికారి పి.పద్మావతి, ట్రాన్స్ కో ఏఈ ఎస్.ఎస్.ప్రసాదరావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఎన్.సత్యనారాయణ, ఆర్ అండ్ బి డిఈ వి.ఎన్.ఎమ్.రావు, అర్చకులు ఎమ్.ఎస్.మూర్తి, ఏపీఎస్‌ఆర్టీసీ ఎం.శ్రీనివాస మూర్తి, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫిషరీస్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎ.జి.ఆర్.బి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆర్ అండ్ బి, ఎండోమెంట్స్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్‌లలో ఒళ్లు గుల్ల

**-మరమ్మతులకు నోచుకోక ప్రజల ఇక్కట్లు**



**ఏలూరు ఫిబ్రవరి 11 పెన్‌పవర్ :** గతుకులకు రోడ్లపై ఒళ్లు గుల్లవుతోంది. వాహనాలుదెబ్బతింటున్నాయి.రాళ్లు రప్పలతో తిప్పలు తప్పడంలేదు.గోతుల రోడ్లలో గడగడ అదురుతూ వెళ్తున్నారు.రాళ్లు తేలి ప్రమాదకరంగా మారుతున్నాయి.మరమ్మతులు చేయ పోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.ఏలూరు రూరల్ మండలం మెండికోడు వంతెన నుండి మొండికోడు గ్రామానికి వెళ్లే ఆర్‌అండ్‌బి రహదారిపై గుంతలు ఏర్పడడంతో గుంతలు తప్పించే క్రమంలో గుంతలలో వాహనదారులు జారి పడుతున్నారు.ఈ రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.మూడు కి.మి మేర రోడ్డంగా గుంతల మయంగా మారింది.రోడ్డు పై గుంతలు పూడ్చి రహదారిని క్రమబద్ధీకరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్ అండ్ బి ఏలూరు మండలం ఇన్చార్జి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషుకుమార్‌ను వివరణ కోరగా మొండికోడు రహదారిలో గుంతలు పూడ్డబానికి చర్యలు ప్రారంబించామని,అయితే ఈ రహదారి కాంటూరు 5 ఉండడం వల్ల ఫారెస్ట్ ఉందని,ఫారెస్ట్ డిపార్ట్ మెంటు నుండి అభ్యంతరాలు తొలగిన వెంటనే మొండికోడు రహదారికి ప్యాచ్ వర్క్ పనులు మొదలు పెట్టి గుంతలు పూడ్చే పనులు చేపడతామన్నారు.

# యువతి ఆత్మహత్య



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఫిబ్రవరి 11 ;** మండలంలోని పి అంకంపాలెం గ్రామంలో బుధవారం అంజన పౌల్ట్రీ ఫార్మ్ లో గిరిజన యువతి అనుమానాస్పద స్థితిలో యువతి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు ,పౌల్ట్రీ సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం ఒడిశా రాష్ట్రం రాయగడ జిల్లా బి ఎల్ వాడి ఓయూ పొంగు గ్రామానికి చెందిన గిరిజన మహిళ రష్మిక( 19) ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు కోళ్ల ఫారం లో పనిచేసేందుకు వచ్చి నాలుగు రోజులు అయిందని తెలిపారు. ఆమె మృతి పై అనుమానాలు తావిస్తుందని భావిస్తున్నారు. ప్రశాంత్ అనే వ్యక్తి, కోళ్ల ఫారం యాజమాన్యం నిర్లక్ష్యవల్లనే గిరిజన మహిళా మృతి చెందిందని పలువురు ఆరోపిస్తున్నారు. మృతురాల తల్లిదండ్రుల కు సమాచారం అందించినట్లు ఎస్సై వి క్రాంతి కుమార్ తెలిపారు. వారు ఇచ్చే ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని ఎస్సై తెలిపారు.

# గూడెం మండలంలో రోడ్ల నిర్మాణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 11** గూడెం మండలం వెంకట్రావు పాలెం,త్యాజంపూడి రోడ్డు నిర్మాణ పనులను శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకట్రావు పాలెం నుంచి తూర్పుగోదావరి జిల్లా త్యాజంపూడి వరకు 13 కిలోమీటర్ల పొడవు,ఐదున్నర మీటర్ల వెడల్పు తో రూ.15 కోట్ల అంచనా వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణాన్ని గత ఏడాది ప్రారంభించామని తెలిపారు. ఈ ఏడాది మార్చి 15 కి రోడ్డు నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. త్యాజంపూడి వద్ద ఎర్రకాలువ పై బ్రిడ్జి నిర్మాణానికి అనుమతి వచ్చిందని తెలిపారు.ఈ రహదారి నిర్మాణంతో కొమ్ముగూడెం,అనంతపల్లి వెళ్లడానికి మార్గం సుగమమ వుతుందని అన్నారు. పట్టింపాలెం రోడ్డుకు రూ.14 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలోనే మెయిన్ రోడ్లనిర్మాణం పూర్తవుతుందన్నారు. పరిసర గ్రామ ప్రజలు నిర్మాణ పనులను పర్యవేక్షించి, నాణ్యతా లోపాలు లేకుండా చూసుకోవాలని కోరారు. ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో భారీ అభివృద్ధికార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ యు శ్రీనివాసరావు, అడపా ప్రసాద్, సిద్ధ వీరన్న, రామ్ లక్ష్మణ్, పేతిన గిరిధర్, అడ్డగర్ల సూరి, మద్దాల మణికుమార్, బైనిపాల ముఖేష్, పసల కొండబాబు, తదితరులు పాల్గొన్నారు

# తాడేపల్లిగూడెం ఇస్లామియా ధార్మిక మహా సభలు జయప్రదం చేయండి - తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 11.** తాడేపల్లిగూడెం నేషనల్ హైవే సమీపంలో ఎన్.కె గ్రౌండ్స్ వద్ద ఫిబ్రవరి14, 15 తేదీల్లో ఇస్లామియా ధార్మిక మహా సభలు జరుగుతాయనిసభ ప్రాంగణాన్ని ఏర్పాట్లు లను ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో, డిఎస్పి విశ్వనాధ్ పరిశీలించారు.

ముఖ్య అతిథిగా బెంగళూరుకు చెందిన మౌలానా ఫరూక్ హాజరవుతున్నారని తెలిపారు.ఉర్దూ, తెలుగు భాషల్లో ప్రసంగించనున్న ముఖ్య వక్తలుమహాసభలకు భారీగా తరలిరానున్న ముస్లిం సోదరులు

సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వహకులు అన్నారు.

పాల్గొన్న ఎమ్మార్వోలు సునీల్ కుమార్, రాజరాజేశ్వరి, డిఫ్ శ్రీనివాసరాజు, టిపిఓ జగదీష్, రూరల్ ఎస్సై ప్రసాద్, తాడేపల్లిగూడెం ఫైర్ ఆఫీసర్ కొండబాబు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసిన మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు: జగదీశ్వరి.



**పోలవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 11.** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషి అభినందనీయం అని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వాహకురాలు కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. బుధవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. మంత్రి లోకేష్ సారథ్యంలో రాష్ట్రంలో విద్య వ్యవస్థలో వినూత్నమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెడుతున్నారని కొనియాడారు. ముఖ్యంగా పేద విద్యార్థులకు సంబంధించిన 1200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయడం ఆనందదాయకం అన్నారు. అలాగే చదువుకున్న నిరుద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వివిధ రకాల కంపెనీలను తీసుకురావడం మంత్రి లోకేష్ కే సొంతమన్నారు. యువతకు విద్యా ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. అలాగే ఈ విద్యా వ్యవస్థలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి సైతం మంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే విద్యతోపాటు క్రీడల అభివృద్ధికి సైతం అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ కు విద్యార్థుల తరఫున జగదీశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.

# అడ్డతీగల జిల్లా పరిషత్ పాఠశాల పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఎంఈఓ..



**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి11:** మండల కేంద్రమైన అడ్డతీగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రీ ఫైనల్ పదో తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాసరావు పరీక్షా కేంద్రాలను సందర్శించారు .

మొత్తం విద్యార్థులు 52 గాను 52 మంది విద్యార్థులు హాజరు అయ్యారు అని ఆయన తెలిపారు .పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తున్నా మనీ, మండల విద్యాశాఖ అధికారి పి. శ్రీనివాసరావు తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం మెనూను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం పదో తరగతిలో 100 శాతం పాస్ రిసల్ట్ తీసుకుని రావాలని,ప్రధానోపాధ్యాయులను బి. వెంకట లక్ష్మి నీ , ఉపాధ్యాయులను ఎంఈఓ పి శ్రీనివాసరావు కోరారు.

## శివరాత్రి మహోత్సవాలకు ఏర్పాట్లపై అధికారులతో సమావేశం



**వై రామవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 11:** ఈనెల 15వ తేదీన జరగబోయే శివరాత్రి మహోత్సవాలకు ప్రభుత్వ ఉద్యోగులు సన్నద్ధంగా ఉండాలని వైరామవరం ఎంపీడీవో కే బాపన్న దొర సూచించారు.

మండలంలో గొర్ర బంద విశ్వేశ్వర స్వామి, పూతి గుంటలో శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగే శివరాత్రి మహోత్సవాలకు ప్రభుత్వ సిబ్బంది సమాయత్తంగా ఉండాలని బుధవారం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. గోరబంద, పూతి గుంట శివరాత్రి ఉత్సవాలు జరిగే ప్రదేశంలో శానిటేషన్,త్రాగునీరు సదుపాయం, ప్రోటోకాల్ పక్కాగా చూడవలసినదిగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీరాములు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరాజు, సంబంధిత పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

# దీన్ దయాళ్ ఏకాత్మాత మానవతా సిద్ధాంతమే దేశభ్యున్నతికి మూలం.





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్. ఫిబ్రవరి 11.** దీన్ దయాళ్లో ఉపాధ్యాయ రూపకల్పన చేసిన ఏకాత్మత మానవతా, అంత్యోదయ సిద్ధాంతాలు భారతదేశం సమగ్ర అభివృద్ధికి మూలమని రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి నాగిరెడ్డి ఆదిలక్ష్మి, నాయకులు నివాళులర్పించారు. ఆర్ఎస్ఎస్ అగ్రనేత స్వర్గీయ దీన్ దయాళు ఉపాధ్యాయ వర్ధంతి కార్యక్రమం బుధవారం సాయంత్రం తాడేపల్లిగూడెం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను అధ్యక్షతన జరిగింది. ఆదిలక్ష్మి, బిజెపి మీడియా ఇంచార్జ్ నరిసే సోమేశ్వరరావు, నాయకులు కార్యకర్తలు చిత్రపటానికి నివాళులర్పించారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి భోగిరెడ్డి ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఈ దేశానికి ప్రకృతితో మమేకమై మన సంస్కృతి సాంప్రదాయాల సమ్మేళనంతో ఏకాత్మ మతా మానవతావాద సిద్ధాంతమే సమగ్ర అభివృద్ధికి మూలమని పేర్కొన్నారు. పెట్టుబడిదారీ కమ్యూనిజం వంటి విధానాలు దేశ పురోగతికి ఏమాత్రం దోహదపడదని అన్నారు. వాజపాయ్ నుంచి నరేంద్ర మోడీ వరకు సిద్ధాంతాలకు అనుగుణంగా పరిపాలన సాగించి దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారన్నారు. బిజెపి జిల్లా మీడియా ఇన్ చార్జ్ నరిసే సోమేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కు డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ లు మూల స్తంభాలని నివాళులర్పించారు. దీన్ దయాళు ఉపాధ్యాయ ప్రతిపాదించిన ఏకాత్మతా మానవతా సిద్ధాంతం అంత్యోదయ విధానం ఈ దేశశీ లో అట్టడుగు ప్రజల వరకు అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాల నా లక్ష్యంతో కృషి చేశారన్నారు. ఆర్ ఎస్ ఎస్ అగ్రనేతల్లో ఒకరైన అటల్ బిహారీ వాజపాయ్, ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో దీన్ దయాల్ ఉపాధ్యాయ సిద్ధాంతాలకు అనుగుణంగా దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నేటి వెంకట లక్ష్మి మాట్లాడుతూ దేశ ఏకాత్మతో మానవతా సిద్ధాంతం ప్రగతి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ రూపకల్పన చేసిన ఏకాదత్మత మానవతా సిద్ధాంతం అనుగుణంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. ఆయన ఆశయాల సాధనకు అందరూ కృషిచేయాలనీ విజ్ఞప్తి చేశారు. బిజెపి నాయకులు ఇమ్మంది బెనర్జీ మాట్లాడుతూ సిద్ధాంతం ఈ దేశ ప్రగతికి మూలమన్నారు. భారతీయ జనతా పార్టీ– పండిత్ దీన దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా 'సమర్పణ దివస్ 'కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా మీడియా ఇంచార్జి నరిసే సోమేశ్వరరావు, రామగాని సత్యనారాయణ. పడాల కావ్య రెడ్డి అడపా రమేష్. బీజేపీ జిల్లా యువమోర్చ అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వర రావు. ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, కావ్యరెడ్డి, కసిరెడ్డి నాగదుర్గ, ఇమ్మంది బెనర్జీ. ఉపాధ్యక్షులు చెరుకూరి గంగాధర్. లచ్చిరెడ్డి సత్యనారాయణ. చేకూరి బంగార్రాజు. గోకా మహాలక్ష్మి. కడియపు సత్యనారాయణ. కసిరెడ్డి నాగ దుర్గ. ఎన్నేటి వెంకటలక్ష్మి. జి.నారాయణ రావు.మిరియాల కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి నాయకుడి కారు అద్దాలు పగలగొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు

**పెన్ పవర్, ఉంగుటూరు । ఫిబ్రవరి 11 :**ఉంగుటూరులో వైఎస్ఆర్సిపి నాయకుడి కారుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డ ఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. వైఎస్ఆర్సిపి చేనేత విభాగం ఏలూరు జిల్లా కన్వీనర్, ఉంగుటూరు మండలానికి చెందిన మాజీ సర్పంచ్ దొంతంశెట్టి సత్యనారాయణకు చెందిన కారును గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అద్దాలను పగలగొట్టారు.

ఈ ఘటనపై బాధితుడు దొంతంశెట్టి సత్యనారాయణ చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సర్వసాధారణంగా అందరితో సౌమ్యంగా మెలిగే సత్యనారాయణ కారును ధ్వంసం చేయడం పట్ల వైఎస్ఆర్సిపి నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు పాల్పడిన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని వైసీపీ ఉంగుటూరు మండల కమిటీ అధ్యక్షుడు మరడ మంగారావు డిమాండ్ చేశారు.

ఈ డిమాండ్‌కు నాయకులు పుప్పాల గోపి, పెనుగొండ బాలకృష్ణ, బండారు నాగరాజు తదితరులు మద్దతు తెలిపారు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు పేర్కొన్నారు.



